# [illegible]

పోల్కంపల్లి శాంతాదేవి

లెవెంత్ క్లాస్ గదిముందు వరండాల
చిరాకుగా పచార్లు చేస్తున్న
భానుమతి. రెండో పిరియడ్ అయ్య
అప్పుడే మూడు నిముషాలు అయిం.
రాధిక టీచరు ఇంకా క్లాను విడిచి బం
టికి రాలేదు. ఓరగా గదిలోకి తొం
చూచింది భానుమతి. ఆవిడ పాఠం చె
తున్నట్టులేదు.

"అబ్బా! అలా ఆ పాడుబడిన బం
శాకు తీసుకుపోయి కృష్ణకుమారిని
చేస్తాడో నాగభూషణంగాడు!" చా
బాధగా, ఆవేశంగా అంటూంది
విద్యార్థిని

మరొక నిముషంసేపు సాగిం
రాధిక చెబుతూన్న సినిమా కథ. విద్యా
నుల ముఖాలు నాగస్వరాన్ని విన్న నా
బాముల్లా వున్నాయి. పాఠం చెబుతూన
ప్పుడు ఎప్పుడూకూడా ఆ నిశ్చల
వాళ్ళలో చూడలేదు భానుమతి. కర చ
ణాలు స్తంభించిపోగా, చెవులురిక్కించి
కొని కళ్ళువిశాలం చేసుకొని భయసంభ్ర
మాలతో రాధిక వంకే చూస్తున్నారు.

"ఓ! పిరియడ్ అయ్యి చాలాసేపైందే
గది ముందు భానుమతిని చూచి కథన
ఆపింది. రాధిక "మిగతా కథ రేపు!
లేచింది.

పాపం! సస్పెన్స్‌తో ప్రాణాల
పోయేట్టున్నాయి పిల్లలకు. వాళ్ళను
అవస్థలో వదిలి వెళ్ళడానికి కొంచెం
కష్టంగావున్నా మరి తప్పలేదు రాధికకు

"రాత్రి సినిమాకు వెళ్ళారా?" నవ్వు
తెచ్చిపెట్టుకొని అడిగింది భానుమ
ఆమె ఇవతలికి వస్తూనే.

"అవును"

"నాలి అయిదు నిమిషాలు వాడు
కొన్నారు. పాఠం చెప్పడానికైతే ఫర్వా
లేదు; ఒక చెత్త సినిమా కథకు."

"అపాలజీ కావాలా?" దీర్ఘం తీసింది
రాధిక.

"నాకు కాదు. మీ ఉద్యోగ ధర్మా
నికి" మందస్వరాన అంటూ కదిలి గదిలో
ప్రవేసించి సీటులో కూర్చొంది భాను
మతి. క్లాస్ మానీటరు రాజేశ్వరి హిస్టరీ
పుస్తకం తెచ్చి బల్లమీద వుంచింది.
రోజూ మామూలువలె వస్తూనే పుస్తకం
తీసుకోలేదు భానుమతి. మౌనగాంభీర్యా
లతో తరగతినంతాపరికిస్తూండిపోయింది.
ఇదివరకటి తన్మయత్వం ఆ పిల్లలలో
మాయమైపోయింది. తప్పుచేసి పట్టుబడి
నట్టుగా వివర్ణమయ్యాయి ముఖాలు.
ఇందాక రాధిక టీచరును మందలించడం
వాళ్ళు విన్నారు. టీచరుకే చెంపపెట్టు
తప్పలేదు. మరి, తమను రెండు చెంపలూ
వాయించకుండా వదులుతుందా ఈ
టీచరు ?

"పాఠం మొదలు పెట్టవచ్చా, యిక?"
కొంచెం చిరునవ్వునూ, కొంచెం గాంభీ
ర్యాన్నీ మేళవిస్తూ అడిగింది భానుమతి.

"... ..." ఎవరికీ నోట్లో నాలుక
లేనట్టుగా కూర్చొన్నారు.

"చెప్పండే మొదలు పెట్టను." చేతికి
తీసుకొన్న పుస్తకం తిరిగి బల్లమీద పడే
సింది.

"చెప్పండి, టీచర్!" ఒక గొంతు
కీచుగా అంది.

"ఏమో! ఆ కృష్ణకుమారి ఏమై
పోతోందో అన్న బెంగతో, ఆ ఆలోచన
లతో మీ మనసులు పరిగెత్తుతూంటే –
నేను పాఠం చెప్పడం కంఠశోషకాదూ
నాకు. నేను అడగడం పాఠం వినే స్థితిలో
ఉన్నారా అని."

"... ..." సిగ్గుతో తలలు వాలాయి.

"నిజంగా, ఇంతకుముందు మీ వల్ల
సిగ్గుపడాల్సిన పొరపాటే జరిగింది.
అందులో సగం బాధ్యత రాధిక టీచరుది.

"మనం బడిలో వుండే సమయం
అయిదుగంటలు. రోజూ ఈ వ్యవధిలోనే
మీరు నేర్చుకోవలసినవీ, తెలుసుకోవల
సినవీ అనేకం. పాఠ్యపుస్తకంలోని సంగ
తులు ఎలాగా మేము చెబుతాము. మీకు
తెలుస్తుంది. కాని, అంతకంటే అమూల్య
మైన విషయాలు, అద్భుతమైన సంగతులు
ఎన్నో ఉన్నాయి. అవి తెలుసుకోవాలన్న
జిజ్ఞాసా, వివిధ విషయ పరిజ్ఞానం
పెంపొందించుకోవాలన్న తపనా మీలో
ఎందరికి వున్నాయి. ఒక పిచ్చిసినిమా
కథలో మీకున్న ఏకాగ్రతలో దశాంశం
విజ్ఞాన తృష్ణలోవుంటే మీరెంత గొప్ప
వారైపోతారో.

"మీరున్నది విద్యార్థి దశ. ఇప్పుడు
ప్రతిక్షణం హృదయ వికాసంకోసం,
విజ్ఞానాభివృద్ధికోసం ఖర్చుపెట్టాలిగాని,
సినిమాలాంటి అల్ప-విషయాలలో ఇంత
ఆసక్తి కుతూహలాలు ప్రదర్శించడం
చాలా జుగుప్సాకరమైన సంగతి. అదీ
మీ విద్యార్థి జీవితానికి తలవంపులు.
మరొకసారి యిలాంటి పొరపాటు జరుగ
కూడదని మీలో ప్రతిజ్ఞ చేసుకోండి.

"పాఠం వినండి యిక."

గంటకొట్టారు. తరువాతి పిరియడ్
టెంత్ క్లాస్ ఇంగ్లీషు వున్నది భానుమతికి.
అక్కడా ఒకటి రెండు నిమిషాలు వెయిట్
చేసింది, శకుంతల టీచరు ఇంకా క్లాసు
విడవకపోవడంవల్ల. లెక్కలు చెప్పడం
ముగించి హోంవర్కు ఇచ్చి కదల
బోయింది.

"మీరు కట్టుకొన్న చీర ఎంత ఖరీదు టీచర్."

"బాగుందా పిల్లా చీర" సవిలాసంగా కొంగు ఒకసారి సవరించుకొందిశకుంతల.

"చాలా బాగుందండి. మీ ఒంటికి ఇంకా బాగుంది ఎక్కడ కొన్నారండీ.

"ఈ పిల్లల్లో బొత్తిగా భయభక్తులు లేవు. కాకపోతే, టీచరు కట్టుకొన్న చీర గురించి విమర్శించే ధైర్యమా అయినా, ఈ టీచర్లకు బొత్తిగా బుద్ధిలేదు పిల్లలకు అనవసరమైన చనువిచ్చి, వాళ్ళతో అనవసర ప్రసంగాలుచేసి నెత్తి నెక్కించుకొంటారు." చిరాకుగా గదిలోకి నడిచింది భానుమతి.

"ఈ పిల్లలకు నాచీర బాగా నచ్చిందట, భాను టీచర్! మీ కెలా వుంది."

"బాగుంది చీర" బలవంతంగా చిరునవ్వు వెలువరించింది భానుమతి. ఆవిడ మరి మాటాడేందుకు అవకాశమీయకుండా కుర్చీలో కూర్చొని పుస్తకం తీసింది. టీచర్లను చూచి ఈ పిల్లలు నేర్చుకొనేది ఎంతో వుంటుంది. వాళ్ళకు మార్గదర్శకులుగా వుండవలసిన వీళ్ళేమో ఈ పిచ్చి వేషాలు వేసుకువచ్చి చూపుతారు. ఎక్కడెక్కడో మారిపోయే ఫాషనులను ఇక్కడ తొందర తొందరగా మార్చి చూపే వ్యక్తి శకుంతల. కట్టిన చీర మళ్ళీ కట్టదు. రోజురోజూ విచిత్రంగా అలంకరించుకు వస్తుంది, సౌందర్యపు పోటీకి వచ్చినట్లుగా. యిలాంటి వాళ్ళను చూచి మరునాడు ఈ పిల్లలు తయారు. ఈ పిల్లలకూ, టీచర్లకూ ప్రభుత్వం ఏదైనా ఒక డ్రెస్సు ఏర్పాటు చేస్తే బాగుండును.

ఆమె అంతగా తన చీర విషయంలో కుతూహలం ప్రదర్శించకపోవడంతోమూతి తిప్పుకుంటూ నిష్క్రమించింది శకుంతల– "బొత్తిగా వస్త్రాలంకరణ గురించీ, సౌందర్య పోషణముగురించీ తెలియని మొద్దు"అని ఈసడిస్తూ.

వాతం మధ్యలో హడావిడిగా వచ్చి పడింది గీత ప్రియ టీచరు–"మన మందలోకి మరొక మగజీవంవచ్చి పడిందండోయ్." అంటూ.

"ఎప్పుడు."

"ఇప్పుడే దిగాడు హెడ్మాష్టరు గదిలో వున్నాడు" అతడి ఊరూ, పేరూ డిగ్రీ, వయసూ, రూపురేఖలూ – అన్నీ వివరించింది అడక్కుండానే.

బళ్ళు తెరచి పదిహేను రోజులవుతున్నా పై తరగతి పిల్లలకు సైన్సు చెప్పడానికి టీచరులేకుండా పోయింది. ఆ విషయం పైకి తెలిపాడు హెడ్మాష్టరు. ఇప్పుడు సైన్సుహాండ్‌గా పంపబడ్డాడు రాజారాం ఎమ్. ఎస్. సి. మనిషి ముఖ్యమ్యేళ్ళ బ్రహ్మచారో, గృహస్థో తెలియదు. విగ్రహం యువతీ జన మనోరంజకంగానే వుంటుంది. పెళ్ళికానివాడైతే పెళ్ళికాని పంతులమ్మలకు తేలు కుట్టిన మర్కటం అవస్థపట్టే అవకాశం వుంది.

గీత ప్రియ తన వాక్ప్రవాహానికి అడ్డుకట్టవేసేప్పటికి భానుమతినుండి ఒక చిరునవ్వు మాత్రం లభ్యమైంది.

చాలా నిరుత్సాహంగా లేచిపోయింది గీత ప్రియ. "ఇదొకబండ. దీని మనసులో ముంటుందో ఎలాంటి ఊహాలు రేగుతాయో దాన్ని పుట్టించిన బ్రహ్మకు కూడా తెలియనీయదు."

అది హయ్యర్ సెకండరీ బాలికల పాఠశాల అయినా ప్రధానోపాధ్యాయినికి బదులుగా ప్రధానోపాధ్యాయుడు పని చేస్తున్నాడు. తక్కిన స్టాఫంతా ఆడవాళ్ళే. మరో ఏడాదిలో రిటైరు కాబోతున్న ముసలి హెడ్మాష్టరును "తాతా" అని ముద్దుగా పిలుచుకొంటారు వాళ్ళు. అంతలో ఈ పడుచు పంతులయ్యవచ్చి పడ్డం పంతులమ్మలకు కంగారుగా, సరదాగావుంది. అతడు వచ్చి గంటకాకముందె అతడువచ్చిన సంగతి విద్యార్థినులు, ఉపాధ్యాయినులకు ఇంచుమించుగా అందరికీ తెలిసిపోయింది.

బడి విడుస్తూనే కొత్త ఉపాధ్యాయుడి కోసం వెదికాయి ఎన్నో జతలకళ్ళు.

భానుమతితో కలసి మాట్లాడుతూ వెళ్ళిపోతున్నాడు రాజారాం.

తన శిష్యురాండ్రకేగాక సహోపాధ్యాయినులకు సైతం నీతిపాఠాలు, గుణపాఠాలు చెప్పే భానుమతి, అందరిలో శిష్టుఅని పేరుబడ్డ భానుమతి, బయట యేమగవాళ్ళతోనూ స్నేహపరిచయాలకు చోటివ్వని భానుమతి కొత్త మాస్టారితో కలసినడవడం చాలా విశేషమైన విషయంగాగోచరించిందిమిగతాటీచర్లకు. అతడు ఆమెకు బంధువో, స్నేహితుడో, పరిచయస్తుడో – ముక్కులు మూతులు కొరుక్కొని ఎటూ తేల్చుకోలేక సస్పెన్స్‌తో సతమతమైపోతుంటే రేపు ఆదివారమన్న విషయం గుర్తువచ్చి మరీ బెంగపడిపోయారు పాపం. ఆ మిస్టరీ బయట పడాలంటే సోమవారందాకా ఆగాలి.

## 2

"ఎక్కడినుండి రావడం? అంతా క్షేమమేనా, రాము". మంచంలో ముసలాయన లేచి కూర్చొన్నాడు, భానుమతితో వచ్చిన రాజారాంను చూచి.

"బావకు మా బడికి బదిలీ అయింది నాన్నా. డ్యూటీలో చేరడానికి ఆఖరు రోజు ఈ వేళ. ఆదరా బాదరాగా వచ్చాడు. స్కూల్ కు" చెప్పింది భానుమతి.

"అయితే, సామానూ ఏదీయేం తీసుకు రాలేదా. ఇంత అర్జెంటు ఏమిటి ఒక రోజుముందు రాలేక పోయావా."

"అదే. నాన్నావాళ్ళ దగ్గరికి వెళ్ళి వచ్చాను. ఇక్కడికివచ్చి డ్యూటీలో చేరానంటె మళ్ళీ ఇంతలో వెళ్ళడం పడదేమోనని. నిన్న వద్దామనుకొంటే అనుకోనిఅవాంతరంవచ్చిపడింది. అమ్మకు సుస్తీగా కనిపించి రావడానికి కాళ్లాడలేదు. ఇక ఈ రోజు ఎలాగారాక తప్పలేదు. సామాను బస్ట్యాండ్ దగ్గర హెూటల్లో పెట్టి బడికి పరిగెత్తాను."

"హెూటల్లో పెట్టావా" విస్మయంగా అడిగాడు ఆయన.

"ఇంటికి రాకూడదని కాదు. మామయ్యా" చిరుగానవ్వాడు రాజారాం. "ఇల్లు ఇంతకుముందు చూచిన వాడిని కాదా. ఇంటికోసం వెదుకుతూ తిరుగుతుంటే అవతల బడికి టైం దాటిపోతుందేమోనని, అలా చేయవలసి వచ్చింది అందులోనూ భాను ఎలాగా

టడిలో కలుస్తుంది కదా, ఇల్లు వెదుక్కు
ప్రయాస తప్పిపోతుందనీ"

"బాగా చేశావుగాని, భోజన
అయ్యాక సామాను తీసుకువచ్చెయి."

పధ్నాలుగు, పదిహేనేళ్ళలో వు
ఒక అమ్మాయి జెరుకుగా, స్నిగ్ధం
చూస్తూంది రాజారాంను. ఆ పిల్ల చెం
తట్టింది భానుమతి. "అలా చూస్తా
బావను, ఇదివరకు ఎప్పుడూ చూడ
దానిలా. చూడవయ్యా, బావా నీకే
ఎలా చూస్తూందో. పాపం పలుకరించ
దాన్ని."

"యేమే, మైనా. అలానక్కి చూ
వేం," సరసంగా ఓ మొట్టికాయ వేశా
ఆ పిల్ల నెత్తిన. "నేనేం పెళ్ళి చూపుల
రాలేదులే సిగ్గుపడకు."

"ఛీ. ఫో" కుంటి గుర్రంలా లోపల
పరిగెత్తింది మైనావతి.

# 3

అది నిండుపున్నమిరేయి. అయి
వెన్నెల మసగ్గా కాస్తూంది. వర్షర్తు
కావడంవల్ల పైన నల్లని మబ్బు
ముసిరాయి.

ఉక్కగావుంది వాతావరణం. భోజన
ముగిస్తూనే ఈజీ చైర్ తెచ్చుకొ
పెరట్లో ఆ మసక వెన్నెలలోనే వేసు
కూర్చొన్నాడు రాజారాం.

తనూ భోజనం ముగించి, సామా
అదీ కడిగివేసి, వంటగది శుభ్రపరచి, త
చేతులు తుడుచుకొంటూ వచ్చింది భా
మతి.

"కూర్చో, భానూ."

"కూర్చోటానికే వచ్చాను. ఇక ఆ
సంగతి తేలిపోవాలి యిప్పుడు" సన్న
నవ్వింది. "సామాను తెచ్చెయ్యమంటే
యేమిటేమిటో అంటున్నావు. నువ్వెం
డొంకతిరుగుడుగా చెప్పినా తేలుతున్న
సారాంశం యేమిటంటే ఇక్కడికివచ్చి
వుండడానికి నీకు ఇష్టంలేదని, నువ్వల
హోటల్లో సామాను పెట్టడంలోకూడ
ఇదే ఉద్దేశ్యం వుందేమో, అన్నీ ఏవేవో
సాకులూ, కథలూ చెబుతున్నావు."

"కథలేం లేవు. ఓ ఇల్లూ అదీ చూసు



కొని సామాను ఏకంగా అక్కడికి తీసుకు
పోవాలనుకొంటున్నాను. ఈ ఒక
రెండు రోజులకోసం సామాను అటూ
ఇటూ తిప్పడం అనవసరం కాదూ?"

"ఓ!" బరువుగా ధ్వనించింది భాను
మతి గొంతు. "ఈనాడు మేమంత కాని
వాళ్ళమయ్యామా నీకు?"

"కానివాళ్ళే. కాకపోతే..." నిష్ఠూ
రంగా అన్నాడు.

"నువ్వనేదేమిటో నాకు తెలుసు.
మన పెళ్ళితో ఏర్పడే బంధుత్వం కాదు
మనది. నువ్వు నాకు మేనమామ కొడు
కువి. నేన్నీకు మేనత్త కూతురిని. ఈ
బంధుత్వం మన పుట్టుకతో ఏర్పడింది.
మనం ఇద్దరం దంపతులం కాకపోయి
నంత మాత్రాన ఈ బాంధవ్యం అబద్ధం
కాదు!"

"ఊఁ" వ్యధమిళితమైన దీర్ఘమైన
నిట్టూర్పు విడిచాడు రాజారాం.

"నువ్వు వేరే ఇల్లు తీసుకు వుంటా
ననడం నాకేం నచ్చలేదు."

"ఏమీ జరుగనట్టుగా మాట్లాడకు,
భానుమతీ!" పెడసరంగా అన్నాడు.
"నీ వజ్ర హృదయంపై నీకు నమ్మకం
వుండొచ్చు. నీ అంత రాయికాదు నా
మనసు. ఈ ఊరికి - బడికి బదిలీ అయిం
దని తెలిసినరోజు నేను ఎంతైనా బాధ
పడ్డాను. ఈ సామీప్యం పాతగాయాన్ని
రేపి కూర్చొబెట్టడానికి కాకపోతే
మరెందుకు? ఇంకా, నన్ను నీ ఇంట్లో
వచ్చి వుండమంటున్నావా?"

ఇదివరకటి బింకమూ, ఏదో అధికా
రమూ ఎవరో లాగేసుకొన్నట్లుగా క్షీణ

త్యరాన అంది: 'అంత కష్టంగాతోస్తే అక్కర్లేదులే. నువ్వింత ఆగ్రహం నింపుకొన్నావని నాకేం తెలుసు ?'

'ఆగ్రహమా?' వ్యంగ్యంగా నవ్వాడు. 'ఆరాధన భగ్నమైనచోట వుండేది ఆగ్రహం కాదు – ఆవేదన. తీరని ఆవేదన, భానూ! ఈ ఆవేదనలోపడి క్షణక్షణమూ శలభంలా దగ్ధమై పోతున్నానని నీ కెలా తెలుస్తుంది? చెప్పినా 'పిచ్చి' అని కొట్టిపారేస్తావు కదూ ?'

'... ...' ఆ మసక వెన్నెల్లో భానుమతి ముఖ భంగిమలు ఎలా మారాయో అతడికి కనిపించలేదు. చాలాసేపటిదాకా మౌనంగా కూర్చుండిపోయిం దామె.

మసక వెన్నెలకూడా మాయమై నల్లని చీకటి వ్యాపించింది. ఒకటీ అరా చినుకులు పడసాగాయి.

'ఇంట్లోకి పోదాంలే, బావా !'

'పెద్దగా ఏం రాదులే. కాసేపు కూర్చో.'

'నా సామీప్యమే నీకు భయం గొల్పుతుంది. ఇంకా ఎదురుగా కూర్చోవాలన్న కోరిక దేనికి ?'

'దూరంగా పోలేను. కోరి, ఎదుట వుంచుకోలేను. పగవాడికి కూడా రాకూడని సంకటం ఇది, భానూ. ఎలా చెబితే అర్థమౌతుంది నీకు నా బాధ ?' రుద్ధంగా అన్నాడు.

'... ...' ఆ అంధకారంలో మౌనంగా, శిలలా కూర్చుండిపోయింది భానుమతి.

ఉండి ఉండి హఠాత్తుగా అన్నాడు రాజారాం; 'ఎప్పుడో జరిగిపోయిన నిర్ణయంగురించి ఇప్పుడు తిరగదోడడం ఏమిటని అనకు. మరొకసారి నువ్వు ఆలోచించు, భానూ. నువ్వు చేస్తున్నది అర్థ రహితమైన త్యాగం. ముమ్మాటికీ. అన్నిటిలో నువ్వు చాలా తెలివైనదానివే అయివుండొచ్చు; ఈ విషయంలోమాత్రం నువ్వు చాలా మూర్ఖంగా పోతున్నావు.'

అతడంత ఖచ్చితంగా చెబుతున్న పొరపాటు తన జీవితంలో ఎక్కడ జరిగిందాఅని, ఒకసారి గతజీవిత పునశ్చరణలో పడిపోయింది భానుమతి.

◆ ◆ ◆

ఇంచుమించు ఇరవయ్యేళ్ళనాటి మాట.

మరణశయ్యమీదివున్న అక్కను చూడడానికి వెళ్ళింది వరలక్ష్మి. అప్పటికి మాట్లాడగలస్థితిలో వుంది లలిత. చెల్లెలిని పిలిచి పక్కన కూర్చోబెట్టుకుంది. 'నా పిల్లను అప్పగించిపోడానికి నీకంటే మరెవరూ కనిపించడంలేదే, వరలక్ష్మీ ! దేవుడు నీకు పిల్లల్ని ఇందుకే ఇవ్వలేదేమో. ఈ పిల్ల నీ పిల్ల అనుకొని పెంచుకో.' పన్నెండు రోజుల పసికందును వరలక్ష్మి ఒడిలో వుంచింది.

పిల్లలులేరని తపించిపోతున్న వరలక్ష్మికి పండంటి బిడ్డ లభ్యంకావడం ఆనందంగానూ, అక్కగారు మృత్యుముఖానికి చేరువకావడం గమనిస్తూంటే బాధగానూ ఉంది.

గంట తరువాత మాటలు పడిపోయాయి లలితకు. మరునాడు కాలం చేసింది.

పసికందుతో ఇంటికి తిరిగివచ్చింది వరలక్ష్మి. నామకరణ మహోత్సవం ఘనంగా జరిపి 'భానుమతి' అని పేరు పెట్టారు.

'మోసి కనకపోయినా ముత్యంలాంటి బిడ్డకు తల్లివయ్యావు, వరలక్ష్మీ. అదృష్టమంటే నీదే,' బారసాలకు వచ్చిన అన్నభార్య హాస్యమాడింది, ఓపక్క కళ్ళు తుడుచుకొంటూనే.

'ఊఁ. కాళ్ళుకడిగి కన్యాదానం చేయకపోయినా అల్లుడినికూడా సంపాదించుకొన్నావమ్మా, వదినా. భానూను రాజాకు పెళ్ళాన్ని చేసుకో.' తల్లి కొంగు చాటున నక్కిచూస్తూన్న రాజాను ఎత్తుకొని తొట్టెలో పాపాయిని చూపింది వరలక్ష్మి. 'నీ పెళ్ళాన్ని చూడవోయ్. బాగుందా ?'

'అమ్మా. పాప ముద్దొస్తూందే. ఎత్తుకోనా ?'

'ఆరిపిడుగా. అప్పుడే ముద్దులకు వచ్చావూ ?'

ఈ సన్నివేశం సంతోషం గొల్పలేదు వరలక్ష్మి అన్నభార్యకు. సిరిసంపదలకు కొటులేని అదృష్టవంతురాలు వరలక్ష్మి. వ్యాపారంలో లక్షలార్జించాడు ఆమెభర్త. ఇంకా ఆర్జిస్తున్నాడు. ఇప్పటి వరకూ వరలక్ష్మికి ఐశ్వర్య గర్వం లేకపోయినా, కటిక దరిద్రానికి నిలయమైన పుట్టింటిపై అభిమానానికి లోటు లేకపోయినా ఈ పిల్లలు పెరిగివచ్చేనాటికి ఎవరు ఎలా మారిపోయేది ఇప్పుడెవరు ఎరుగుదురు ? ఇప్పటినుండీ పసిమనసుల్లో ఆశలు రేపడం తెలివితక్కువ కాదూ ?

'అదెలా కుదురుతుంది, వరలక్ష్మీ ? నాపిల్ల నీ ఇంటికికోడలై రావాలిగాని, నీ పిల్ల మా ఇంటికి రావడం ఏంబాగు ? ఆడపిల్ల పిల్ల మాకూ ఆడపిల్లే.'

'ఎలాగా మగపిల్లాడి తల్లినని బెట్టుపోకమ్మా, తల్లీ. మా భానూ రాజాకు పెళ్లాం అన్నాను. అదంతే. అరు నూరయినా వీళ్ళిద్దరూ ఆలూ మగలూ కావలసిందే. నీ కొడుకువెత్తు ధనంపోసి వాణ్ణి మా భానూకు మగణ్ణి చేస్తాను.'

'కొప్పు వున్న అమ్మ ఎలా కులికినా అందమేనే. వరలక్ష్మీ.' నవ్విందామె.

పదేళ్ళు కాలచక్రంలో కలిసిపోయాయి.

ఆ సంవత్సరం ఆనంద, విషాద సంఘటనలు కలసికట్టుగా వచ్చిపడ్డాయి వరలక్ష్మి కుటుంబంలో.

అక్క కూతురిని పెంచడంలో తనకు సంతానం లేని కొరతనే మరచిపోయిన వరలక్ష్మి ఎవరూ అనుకోని విధంగా గర్భం దాల్చింది.

మైనాను ప్రసవించి మూడోనాడు కన్నుమూసింది వరలక్ష్మి. ఆమె చనిపోయే క్షణంలో భానుమతి చెంతనే వుంది. 'ఇలా చూడమ్మా, భానూ ! మా రాత అదేమో, మీ అమ్మా, నేనూ పురిటిగండంలోనే దాటిపోతున్నాం. మీ అమ్మ పోతూ నిన్ను నా కప్పగించి పోయింది. ఇప్పుడు నా పిల్లను నీ చేతుల్లో పెట్టిపోతున్నాను. పెంచినా, చంపినా నీదేభారం.

'తండ్రి కాకపోయినా తండ్రిలాగే పెంచాడు నిన్ను మీ చిన్నాన్న. నేను చనిపోయాక ఆయన పిచ్చివాడైపోతాడేమో ! కంటికి రెప్పలా చూచుకోవలసిన భారం నీదే. చిన్నదానినైనా పెద్ద

తిరువునే పెట్టిపోతున్నాను'. అని కన్ను మూసింది.

వరలక్ష్మిని చేసుకొన్నాకనే అన్ని విధాల కలసివచ్చి వ్యాపారంలో లక్ష లార్జించిన వాసుదేవరావు, అదృష్టవతి అయిన భార్యతోపాటు ఐశ్వర్యాన్ని కూడా పోగొట్టుకొన్నాడు. అయినా రేళ్ళలో పరిస్థితులన్నీ తారుమారైపోయి వ్యాపారం కట్టిపెట్టేనాటికి ఆయన చేతిలో ఛిల్లిగవ్వకూడా లేదు. మూడేళ్ళ వయస్సులో పక్షపాతంసోకి చెయ్యి, ఎడమకాలూ బలహీనపడిపోయిన మైనావతి, మెట్రిక్ చదువుతూన్న భానుమతి, వరమ దారిద్ర్యంతో తానూ మిగిలారు.

తను చదివిన చదువుతో ఉద్యోగం చేయవలసి వస్తుందని ఏనాడూ ఊహించి వుండని భానుమతి – "నేను టీచర్ ట్రెయినింగ్ అయ్యి ఉద్యోగం చేస్తాను, చిన్నాన్నా!" అని అనవలసి వచ్చిం దొకనాడు.

ఆ కుటుంబానికి వున్న ఆశా, ఆధారం అదొక్కటే. మరి గత్యంతరంలేదు. కాని, అందుకు ఒప్పుకోడానికి గిజగిజ లాడి పోయింది వాసుదేవరావు అంతరాత్మ. నీతో ఉద్యోగం చేయించడమా? వద్దమ్మా" అన్నాడు బాధగా.

పినతల్లి చనిపోతూ తనకు చెప్పిన మాట గుర్తు చేసింది భానుమతి. "మరో విధంగా పిన్ని కోరిక నెరవేర్చేందుకు అశక్తురాలిని చిన్నాన్నా. నా చేతిలో వున్న పని నన్ను చేయనివ్వు, నా కర్తవ్యం నెరవేర్చుకోనీయండి. కాకపోతే, పర లోకంలో వున్న పిన్నికి సంజాయిషీ ఇచ్చుకోలేను" అన్నది గాద్గదికంగా, కంటనీరు తిరుగుతూంటే.

మేనకోడలు టీచర్ ట్రెయినింగ్‌లో చేరబోతున్నదని తెలిసి హడావిడిగా వచ్చింది రాజారాం తల్లి రుక్మిణి. "ఇదే మిటి అన్నయ్యా, భానూ ట్రెయినింగ్‌లో చేరటం నిజమేనా?"

"చెప్పేవాళ్ళు ఎవరూ లేరమ్మా కానీ, పట్టి మంకుపట్టుదైపోయింది. నేను చెబితే వింటేనా? ట్రెయినింగ్‌లో చేరుతుందట" విసుగ్గా అన్నాడు వాసుదేవరావు.

"ఒసే భానూ! నీ కెవళ్ళూ చెప్పే వాళ్ళు లేరనా, నువ్వే పెద్ద దానివనా, నువ్వు ట్రెయినింగ్ అయ్యి ఉద్యోగం చేయవలసినంత ఖర్మేం పట్టింది?"

"ఉన్నమాట వున్నట్టు చెప్పాలంటే మాకు అంతకంటే గత్యంతరంలేదు, అత్తయ్యా! ఆర్థికంగా మా పరిస్థితులు యేం బాగా లేవు."

"నీ ఉద్యోగమే దిక్కు కాబోలు ఈ ఇంటికి" ఈసడించింది రుక్మిణి. "పెళ్ళయ్యి ఒకింటి దానివి కావలసిన దానివి, ఉద్యోగంచేసి వీళ్ళను ఉద్ధరిస్తూ కూర్చుంటావా?"

"చిన్నాన్ననూ, మైనానూ ఇలా విడిచి నేను ఒకింటి దాన్నై వెళ్ళిపోవడం కల్ల. నాలో వీసమెత్తు కృతజ్ఞత వున్నా వాళ్ళనలా వదిలేసి వెళ్ళను."

వింటూన్న వాసుదేవరావూ, రుక్మిణీ తెల్లమొహాలు వేసుకొని చూచారు. యేడాది కిందటిదాకా రాజారాం ఈ ఇంటిలోనే వుండి చదువుకొన్నాడు. అతడూ, భానుమతీ చిన్నప్పటి నుండి కలసి మెలసి పెరిగి మొన్నటిదాకా అన్యోన్యంగా ఉన్నారు. వాళ్ళిద్దరికీ పెళ్ళి చేసే విషయంలో పెద్దలెవరికీ ఎలాంటి అభ్యంతరాలూ, అనుమానాలూ లేవు.

బలవంతంగా ముఖంమీదికి నవ్వు తెచ్చుకుని అంది రుక్మిణి. "నిజమే, భానూ. చిన్నప్పుడే తల్లి కరువైన నిన్ను చేరదీసి పెంచి పెద్దజేసిన మీ చిన్నాన్ననూ, తల్లిలా నీ చేతుల్లతో పెంచి పెద్ద జేసిన మైనానూ విడిచి నిన్ను పెళ్ళి చేసుకొని వెళ్ళిపొమ్మని చెప్పడం ఎవరికి ధర్మంగా ఉంటుంది? అలా ఎప్పటికీ జరుగకూడదు.

"కాని, ఇందుకోసం నువ్విలా పెళ్ళి చేసుకోనని భీష్మించుకు కూర్చోవడం కూడా విజ్ఞతగా కనిపించడంలేదు. ఎవరూ హర్షించని విషయమిది. ముఖ్యంగా, మీ చిన్నాన్నకే తలవంపులు తెచ్చిన దానివవుతావు.

"నువ్వు పెళ్ళి చేసుకోబోయేది ఎవరో పరాయి వాడిని కాదుగా? మీ రాజా బావనే. చిన్నాన్ననూ, మైనానూ




నీ దగ్గర వుంచుకొంటానంటే అతడు కాదంటాడా? అందరూ మెచ్చే మార్గ మిది."

"అందరూ మెచ్చుతారేమోగాని నా మనసుకు నచ్చడంలేదు అత్తయ్యా" నిష్కర్షగా అంది భానుమతి. "నా వాళ్ళకు నేను సేవ చేసుకొంటాను. నా శక్తి మేరకు, నా బొందిలో ప్రాణం వున్నంత వరకూ ఎవరి దయా ధర్మభిక్ష క్రిందకి చేర్చను వాళ్ళను." చటుక్కున లేచి వెళ్ళి పోయింది అక్కడి నుండి.

కొయ్యబారిపోయింది రుక్మిణి. "ఇది ఎప్పుడింతగా పెద్దదైపోయింది అన్నయ్యా?"

భానుమతి నిర్ణయం విని స్థాణువులా కూర్చుండిపోయిన వాసుదేవరావుచాలా సేపటివరకూ ఈ ప్రపంచంలో పడలేదు.

మరి చేసేదిలేక ఊరికి వెళ్ళిపోయింది రుక్మిణి మరునాడు. తల్లివల్ల సంగతి తెలిసిన రాజారాం తీవ్రంగా చలించి పోయాడు. భానుమతి యిలాంటి నిర్ణయం తీసుకోగలదని కలలో కూడా ఊహించి వుండలేదతడు. అర్థరహితమైన తన నిర్ణయాన్ని మార్చుకోమని కోరుతూ ఉత్తరం రాశాడు భానుమతికి.

"...కలలో కూడా వూహించివుండని విషయం విన్నాను భానూ, ఇది నిజమా?

"నిజమైతే నువ్వు చాలా మూర్ఖపు పట్టులో వున్నావని ఖచ్చితంగా చెప్ప గలను. మామయ్య వాళ్ళకోసం పవిత్ర




మైన వివాహబంధాన్ని తృణప్రాయంగా నీ జీవితం నుండి పక్కకు నెట్టి వేయడమా?

అంత అవసరమేముంది? మనమిద్దరం ఒకటయ్యాక వాళ్ళను మనతో వుంచుకోవద్దని నేనంటానా?

బళ్ళు ఓడలయ్యాయి. ఓడలు బళ్ళయ్యాయి. భానుమతీ, మామయ్య ఒకనాడు చిన్న పెట్టుబడి పెట్టి నాన్నతో ప్రారంభింపచేసిన వ్యాపారం ఈనాడు లక్షలమీద నడుస్తూంది. ఆయన పెట్టిన భిక్షవల్లే మేమీనాడు లక్షాధికార్లమయ్యాం. ఆయనకు మేమే విధంగా కృతజ్ఞత వెల్లడించినా సరిపోదు.

ఇప్పుడు వాళ్ళను మనతోపాటు ఉంచుకోవడం కంటే కావలసిందేముంది.

ఇదే నీకు ధర్మంగా గోచరిస్తుందేమో! ఖర్మ! అయితే, మరోమాట చెబుతాను. పెళ్ళయితే నువ్వు ఉద్యోగం చెయ్యకూడదన్న ఆంక్షేమీ లేదు. ఇంకా చదువుకో. ఉద్యోగం చెయ్యి. నీసంపాదనతోనే నీ వాళ్ళను పోషించుకో, కాదనే దెవరు?

మనసు మార్చుకొని నువ్వు తెలిపే శుభ సమాచారానికై ఎదురు చూస్తుంటాను.

భానూ. నాకు ఆశ్చర్యంగావుంది- ఆ మాట ఎలా అనగలిగావో, సినిమాల్లోలా డ్యూయెట్లు పాడుకొంటూ పార్కులవెంట పరుగులు తీయకున్నా స్నేహంగా, అన్యోన్యంగా పెరిగాం. ఈనాడు మన వివాహం కాదనడానికి నీ మనస్సెలా అంగీకరించిందో.

విన్న క్షణంనుండి నాకు మనశ్శాంతి లేకుండా పోయింది, భానూ. నీది మనస్సో బండో నాకు తెలియదు కాని ఇలా మనుషులతో ఆడుకోవడం మంచి పనికాదు,

ఇకనైనా ఈ ఆట చాలించి — నువ్వు వ్రాసే జాబు కుతకుతలాడిపోతున్న నా మనస్సుపై పన్నీటిజల్లు కాగలదని ఆశిస్తూ — నీ బావ, రాజారాం."

అతడు ఆశించినట్టుగా ఆమె నుండి వచ్చిన ఉత్తరం అతడి తప్తహృదయంపై పన్నీటిజల్లుకాలేదు. మండుటెండలో నిలిచిన వాడిని అగ్నిగుండంలోకి త్రోసినట్టయింది.

"...ఇంతకుముందు నీకు తెలిసిందే నా స్థిర నిశ్చయం. ఎవరు ఎన్ని చెప్పినా మార్పువుండదు.

పెళ్ళికానంత వరకే నేను సర్వస్వతంత్రురాలిని. యేం చేసినా నా మనసుకు తృప్తిగా ఉంటుంది. పెళ్లి అయ్యాక ఉద్యోగంచేసినా భర్త అనుజ్ఞతోనే. నువ్వు సహృదయుడివి గనుక నాకెలాంటి ఆంక్షలూ ఉండకపోవచ్చు. కాని అది నాకు నీ దయాభిక్షే అవుతుంది. నువ్విచ్చే ఆ స్వాతంత్ర్యంలో మంచి చెడ్డలేవి జరిగినా అందుకు సంజాయిషీ నీకు నేను చెప్పుకోవలసే వస్తుంది. నువ్విచ్చే ఆ స్వేచ్ఛ నాకు స్వేచ్ఛగా కనిపించదు.

అన్యథా భావించకు.

ప్రేమ సంగతా. యేమో! వివాహం వద్దనుకొన్నందుకు, నీకు కలిగిన వికారాలేవీ నన్ను చుట్టుముట్టడంలేదు. ఇక స్నేహం, అన్యోన్యమా-ఇప్పుడు మాత్రం వద్దనేదెవరు. ఏనాడూ మన అనుబంధం అంచులు దాటలేదు. ఇప్పుడూ అలాగే ఎందుకు ఉండకూడదూ?

పిచ్చిపిచ్చిగా మనసు పరుగులు తీయకుండా స్థిమితం చేసుకో — ఉంటాను— భానుమతి.

భానుమతి రాజారాంల మధ్య నడిచిన ఆ ఉత్తరాలతో సంబంధం తెగిపోయినట్టయింది. ఈ అయిదేళ్ళలో ఇద్దరిమధ్య ఉత్తర ప్రత్యుత్తరాలుగానీ, ముఖచూపులుగానీ లేవు.

* * *

భానుమతి గుండెలోతులనుండి విషాదభరితమైన నిట్టూర్పు ఒకటి వెలువడింది.

ఒకటి రెండు చినుకులు రాల్చి మబ్బులు చెదిరిపోయాయి. చందమామ మెల్లమెల్లగా బయటికి వస్తున్నాడు.

శిరసు అవనతంచేసి మోకాళ్ళచుట్టూ చేతులుచుట్టి కూర్చొన్న భానుమతికేసి చూస్తూ, కొంచెం ఉద్వేగంగా అన్నాడు రాజారాం. "చెప్పు, భానూ, ఇంతకఠోర నిర్ణయం తీసుకొనేఅవసరం ఏ మొచ్చింది నీకు. చిన్నాన్న నీకెంత కావలసినవాడో నాకూ అంత కావలసినవాడు. నా మేనత్త భర్త ఆయన."

తలెత్తి నెమ్మదిగా అంది భానుమతి. "ఇక్కడ ప్రధానం బాంధవ్యంకాదు. నేను ఈ కుటుంబానికి రుణ పడివున్నాను ఎలా అంటావా. నన్ను కన్నవాళ్ళుకాదు చిన్నమ్మ, చిన్నాన్న. కాని నా పూర్వజన్మ సుకృతమో, రుణశేషమో — కన్నకూతురికంటే గారాబంగా పెంచారు. ఇక్కడే నేను రుణపడిపోయాను ఈ కుటుంబానికి. నేను ఈ ఇంట పుట్టినదాన్ని అయితే రుణ ప్రసక్తేవచ్చేదికాదు. దారిద్ర్యంతో, అనారోగ్యంతో క్రుంగిపోయిన చిన్నాన్నను కనిపెట్టుకువుండే బాధ్యత మైనాకంటే నా మీద నే ఎక్కువగా ఉన్నట్టు భావిస్తున్నాను."

"నీ ఈ కర్తవ్యపాలనలో, త్యాగప్రదర్శనలో ఒక ప్రేమహృదయం నిర్దయగా నలిపివేయబడిందన్న విషయం నీకు గుర్తు వస్తుందా, భానుమతీ" వ్యాకులంగా అడిగాడు.

"పిచ్చి!" తేలికగా నవ్వేసింది. "మేనరికం ఉత్తదైందని తెలిసి ఈ ఐదారేళ్ళలో ఎన్ని సంబంధాలో మీ ఇంటి చుట్టూ ప్రదక్షిణాలు సలిపాయని తెలిసింది' ఇన్నాళ్ళూ నన్ను తిట్టుకొంటూ శపిస్తూ పెళ్ళక్కర్లేదని భీష్మించుకు

కూర్పేక ఏదో ఓ సంబంధం చేసుకొని ఒకింటి దానివైపోతే—ఇప్పుడు నన్నిలా అడిగే అవసరమే వచ్చేదికాదు. శౌరీ వ్యామోహంతో కొట్టుకొంటూ అత్తా మామయ్యల మనసులకు తీరని వ్యధ కల్పించావు. నా కోసం — సుఖ సంతోషాలతో నిండిపోవలసిన నీ జీవితాన్ని అలా చెనుకోవడం — యేమిటో, తెలివితక్కువగా కనబడుతూంది నాకు.'

'నీ మాటలు వింటూంటే పట్టుక తన్నేయాలనిపిస్తూంది భానూ,' తిక్క కోపంతో లేచాడు రాజారాం. నా అవస్థ నీ కంత వెటకారంగా ఉందేం.' బలంగా భానుమతి భుజాలుపట్టి పైకి లేవదీశాడు

అతడి ప్రవర్తనకు బిత్తర పోయింది భానుమతి. 'మనిషి అలా వణికి పోతున్నావేం'.

పూర్ణచంద్రుడు ఒక్కక్షణం మేఘాలన్నిటినీ తప్పించుకొని ప్రకృతి మీద వండువెన్నెల వెదజల్లాడు.

భీతితో చలించిపోతూన్న భానుమతి నేత్రాలలోకి గ్రుచ్చిచూస్తూ ఉద్వేగంగా అన్నాడు. 'ఇలా నా కళ్ళలోకి సూటిగా చూడు భానుమతీ. నా ప్రేమ వెర్రి వ్యామోహం క్రింద కట్టేయడానికి నీకు మనస్సెలా అంగీకరించింది.'

'... ... ...'

'మనస్ఫూర్తిగా చెప్పు. మన ఇద్దరి మధ్య ఏర్పడ్డ ఈ దూరం నీకేమీ బాధ కలిగించలేదా. నేనంటే నీకు... ఇప్పుడు చెప్పు భానూ, చెప్పందే వదలను. నిర్మోహిగా నటించకు. నా కళ్ళలోకి సూటిగా చూచి చెప్పు. నేనంటే నీకు.

వివశంగా కళ్ళువాల్చిన భానుమతి అదిరిపోతున్న పెదవులతో అంది. 'ఏమో నేనలాంటి ఆలోచనలకు తావీయను. నాకు తెలియదు. నన్నొదులు.'

'నా కళ్ళల్లోకి చూచి చెప్పు'

'ఊహుఁ నన్నొదులు.' అతడి చేతుల మండి భుజాలు విడిపించుకొని ఇంట్లోకి పరిగెత్తింది భానుమతి. నిస్సృహగా తిరిగి పూర్వ స్థానంలో కూలబడిపోయాడు అతడు. ఆ కుర్చీలోనే అతడికి తెల్లవారి పోయింది.

# 4

'రాముం రాలేదేం.'

ఆ మరునాడు మధ్యాహ్నం బడినుండి ఒక్కతే వచ్చిన భానుమతిని ప్రశ్నించాడు వాసుదేవరావు.

'వేరే ఇల్లు తీసుకొన్నాడుగా? హొటల్లో భోజనంచేసి అక్కడికి వెళ్ళిపోతాడు.' నిర్లిప్తంగా చెప్పింది.

'ఏమిటి. రామం వేరే ఇల్లు తీసుకొన్నాడా.' నివ్వెరపోయాడు ఆయన.

భానుమతి భోజనంచేసి వచ్చి బడికి వెళ్ళడానికి తయారవుతూంది.

'రామానికి మనం పరాయి వాళ్ళమయ్యామా ఈనాటికి' గొణిగాడు ముసలాయన. 'భానూ, ఇలా జరిగిందంటే పూర్తి బాధ్యత నీదేకాదూ? అవును. ఏం ముఖం పెట్టుకొని ఈ ఇంట ఉంటాడతడు.

'ఎవళ్ళ ఇష్టం వాళ్ళది, చిన్నాన్నా. అతడు వేరే ఇల్లు తీసుకొని వెళ్ళిపోయాడని మనం బాధపడడం ఎందుకు.'

'బాధ ఉండదూమరి. ఈ ఇంటికి అల్లుడు కావలసినవాడు, నీ మంకుపట్టుతో ఈనాడు పరాయివాడై పోయాడు.

'భానుమతీ! నువ్వు ఎవళ్ళకోసం అతడిని దూరంచేసి నీ జీవితాన్ని వంటరితనం పాలు చేసుకున్నావో – వాళ్ళుమాత్రం సుఖపడడంలేదమ్మా. నీ ఈ చర్యవల్ల నా మనసు నరకం అనుభవించని క్షణంలేదు.' కొద్దిసేపు ఆగి, గాద్గదికంగా తిరిగి అన్నాడు. 'మాకోసం కదా, నువ్విలా తయారుకావడం? మైనాను తీసుకొని ఏ పుణ్యక్షేత్రాలకైనా పారిపోదామా – లేకపోతే దాన్నో నూతిలోకి తోసేసి, నేను ఉరిపెట్టుకు చావనాఅని ఆలోచిస్తుంటాను. అప్పుడు కాని నీ జీవితం బాగుపడదమ్మా. మేము బ్రతికి వున్నంతవరకూ నీకు సుఖం లేదు.'

'చిన్నాన్నా' బాధగా అరిచింది భానుమతి. 'మరోసారి యిలా అనకు, చిన్నాన్నా ముందునేనే ఉరిపెట్టుకు చస్తాను' గబగబా కళ్ళు తుడుచుకొని, నోటుబుక్కు తీసుకొని జోళ్ళు వేసుకొని బయటికి నడిచింది.

భానుమతిని అలా చూస్తుంటే ఏమిటో గుండెలో చేయిపెట్టి కలచినట్టనిపిస్తుంది వాసుదేవరావుకు. లక్ష్మీకటాక్షం తన మీద వున్నంతవరకూ అపురూపంగా పెరిగింది ఆమె. రాజభవనం లాంటి తనింటిలో ఓ రాకుమార్తెలా పెరిగింది. ఓ ఇంటిదై దొరసానిలా బ్రతకవలసినపిల్ల పంతులమ్మ అయ్యి మరో రెండుజీవాలను మెడకు వేసుకొని జీవనయాత్ర సాగించవలసివచ్చింది. పగలంతా బళ్ళో శ్రమ, ఇంటికి వస్తూనే తనకూ మైనాకూ అన్నీ అమర్చడం, మళ్ళీ పరీక్షలకంటూ అర్ధరాత్రి దాకా చదువుతో – పూర్తిగా కష్టజీవిగా మారిపోయింది. ఈ అయిదారేళ్ళలో కష్టపడింది కాబట్టే ఈరోజు ఎం. ఎ. కాగలిగింది. కష్టేఫలీ అన్న మాటకు ఆదర్శంకాగలిగిందిఆమె జీవితం. ఆమె వృత్తిలో సాధించిన ఉన్నతీ. తెచ్చుకొన్న పేరూ తనకు గర్వానందాలను కలుగజేసినా – అలా కాక మరోవిధంగా అయితేనే తనకు పూర్తి శాంతిగా ఉండేది. అది రాజారాంతో ఆమె వివాహం. రాజారాంనుకూడా తనదగ్గరే వుంచుకొని చదివించాడు. ఆమే,అతడూ– చిలిపి కయ్యాలాడుకొంటూ, చిలిపి ముచ్చట్లాడుకొంటూ – చూడ చక్కని జంటగా కనిపించేది. ఆ ఇద్దరి వివాహం తామంతా మనసారా వాంఛించినది – భానుమతి పెంకెతనంతో చెడిపోయింది. ఇప్పుడు రాజారాం పరాయివాడిలా వేరే ఇల్లు తీసుకొని వెళ్ళిపోయాడని తెలిసి మనసు విపరీతమైన వేదనకు లోనవుతున్నది,

మరెంతో కాలం భానుమతి జీవిత సౌఖ్యానికి తాము అడ్డు కాకూడదు. మైనాను. తీసుకొనిఎక్కడైనా పారిపోవాలి. కొద్దిరోజులు తమకోసం చింతించి, చివరికి బావను తోడుగా చేసుకొంటుంది భాను.

ఆయన ఆలోచన ఆచరణలో పెట్టక పూర్వమే ఆయనను ఏడేళ్ళుగా పట్టుకు పీడిస్తూన్న ఉబ్బసపు వ్యాధి తీవ్రమై పూర్తిగా మంచం దిగనీయలేదు. డాక్టరును తీసుకురావడం మందులు తీసుకురావడం – భానుమతి శ్రమ ఇంకా అధికమైంది.

'భానునుండి మేము దూరంగా వెళ్ళిపోవడం భగవంతుడికి యిష్టంలేదేమో! కానీయ్! ఈ వ్యాధి ఇలాగే ముదిరి నేను

ఆయన సాన్నిధ్యానికి వెళ్లిపోతే- మైనా ఉంటుంది భాను ప్రాణానికి. మైనాను తప్పించే మార్గం నాకు తెలియదు. నాకు మాత్రం రోజులు దగ్గరకి వచ్చాయి. వెళ్ళిపోతున్నాను. అప్పై భాను జీవితం ఎలా మలుపు తిరిగినా ఎలా సాగినా నేను చూడబోయేది ఉండదు' అనుకొన్నాడు వాసుదేవరావు.

## 5

స్టాఫ్ రూమ్‌లో కలిశారు భానుమతీ, రాజారాం.

'బడికి నిన్న సెలవు పెట్టావు. ఒంట్లో బాగా లేదా ముఖం అలా వాడి పోయిందేం.'

'నిన్న రాత్రంతా నిద్రలేదు. మన స్వంతా ఏమిటో చికాగ్గా ఉంది. బాబాయ్' అలసటగా అంది భానుమతి. 'చిన్నాన్నకు ఉబ్బసం జాస్తి అయింది, రెండురోజుల నుండి. అందుకే నిన్న సెలవు పెట్టవలసి వచ్చింది.'

'మామయ్యకు బాగాలేదా? నాకు చెప్పలేదేం మరి?' ఆత్రంవ్యక్తం చేశాడు అతడు.

'ఎవరికని చెప్పడం?' చురుగ్గా చూచింది.

'ఓ!' బరువుగా నిట్టూర్పు విడిచాడతడు.

లోపలికి ఓరగా చూస్తూ గది ముందు నుండి వెళ్లిపోయింది గీతప్రియ.

కొత్త మాస్టారు భానుమతికి బావ గారని తెలిశాకగాని పంతులమ్మల తత్తర పాటుకు ఫుల్‌స్టాప్ పెట్టబడలేదు. అతడి మీద మోజు వాళ్లిద్దరి బాంధవ్యం బయటపడ్డాకచల్లబడి పోయింది. అప్పుడు గాని వాళ్ళమనసులు కాస్త కుదుటబడ లేదు. కాని భానుమతిని చూస్తే కొంచెం ఈర్ష్యగా కనిపిస్తున్నారు. ఆమెను చూచి ఏవో విసుర్లూ, పరిహాసాలూ.

భానుమతి చిరునవ్వు నవ్వేసి ఊరు కొంటుందిగాని, వారి ఊహ భ్రమ అని తెలియజేసే ప్రయత్నం చేయలేదు. 'వాళ్ళా భ్రాంతిలో ఉండటమే మేలు, కాకపోతే టీచరమ్మల చిందులతో స్కూలు వాతావరణం కలుషితమై పోవచ్చు. అసలు, ప్రభుత్వానికి బుద్ధి లేదు. మనుషుల్లో పూర్తి సంస్కారం రాకముందే ఆడవాళ్ళతో కలిసి పని చేసేందుకు మగవాళ్ళను పంపడం ఏమంత మంచిపని? అభ్యుదయం పేరుతో వాతావరణాన్ని కలుషితంచేయ డంకాక మరేమిటి? యువకుడూ, అంద గాడూ అయిన కొత్త మాస్టారు రాక టీచరమ్మల్లో ఎంత కలవరం లేవదీసిందీ?'

బడి వదిలాక, భానుమతి ఆహ్వానించక పోయినా ఆమెతో కలిసి ఇంటికి వచ్చాడు రాజారాం, మేనమామ ఆరోగ్య పరామర్శకని.

'ఎలా వుంది, మామయ్యా?'

'ఆయాసం ఎక్కువగా వుందయ్యా!'




నీచసంగా, అయోమయంగా జవాబిచ్చాడ చేసుకోవడంకాదు. 'పోవడం ఎప్పుడైన పోయేదే- ఆ పోవడం సుఖంగా తొందరగా అయితే బాగుండేది. అది ఎంత పుణ్యం చేసుకున్నవాళ్ళకో ? ఆడపిల్ల మీద ఆధారపడి ఇంకా ఎన్నాళ్ళీ పాపిష్టి జీవితం సాగించేది వుందో ? విరక్తిగా కళ్ళు మూసుకొన్నాడు.

ఆయన తన బ్రతుకును ఎంతగా ఏవగించుకొంటున్నాడో ఆమాటల్లో స్పష్టమై ఒక నిట్టూర్పు విడిచాడు రాజారాం.

'బాబూ !' నెమ్మదిగా పిలిచాడు. 'ఇలా వచ్చి నా దగ్గరగా కూర్చో. నీతో ఒకమాట చెప్పాలి.'

'చెప్పండి, మామయ్యా' దగ్గరగా కూర్చొని అడిగాడు.

'మీ అత్త బ్రతికివుంటే ఇలా ఎంత మాత్రం జరిగేదికాదు. భాను నీ పెళ్ళామయ్యి, పిల్లా పాపా కలిగి వస్తూ పోతు ఉండేది, అందరి ఆడపిల్లల్లాగే ! అది పోవడంతోనే అందరి అదృష్టాలు వక్రించాయి. నాకిక కొద్దిరోజులే ననిపిస్తూంది. మైనా గురించి నాకేంచింత లేదు. భాను ఉన్నంతవరకూ దానిది అనాథబ్రతుకు కాదూ కాదు. నా బెంగంతా భాను గురించే' గొద్ది క్షణాలు ఆగి, ఓపిక కూడదీసుకొని తిరిగిఅన్నాడు: 'ఇన్నాళ్ళు ఎలాగా వున్నావు. మరిగొద్ది రోజులు ఆగిచూడు, నాయనా ! భాను మనసు మార్చుకొంటుందేమో ? నే నిన్ను కోరేదిదొక్కటే.'

'తను మనసు మార్చుకోవడంకంటే నాకు కావలసిందేముంది, మామయ్యా' అన్నాడు అర్ధోంగా. 'కాకపోయినా కొద్ది రోజులుకాదు- ఈ జీవితమంతా యిలా గడిపేస్తాను. ఇది ఏనాడో నాలో జరిగిపోయిన నిర్ణయం. మీరు బెంగపెట్టుకోకండి. భాను మనసు మార్చుకొన్నరోజు ఆమెను ఆనందంగా స్వీకరించడానికి నెప్పుడూ తయారుగా వుంటాను.'

'నాన్నా !' మైనా గుమ్మంలోకి వచ్చింది, 'సాయంత్రం వేసుకోవలసిన మాత్రలు వేసుకొన్నావో, లేదో అడిగి రమ్మంది అక్క.'

'వేసుకొన్నానని చెప్పు !' మైనా అక్కడినుండి వెళ్ళిపోయేక 'ఈ మందులకో నా ప్రాణాలు తీస్తున్నదయ్యా భాను !' అన్నాడు.

కొద్దిసేపు అక్కడ కూర్చొని లోనికి వెళ్ళాడు రాజారాం.

అప్పుడే పనిమండి తెమిలి బాత్‌రూం నుండి వస్తూన్నది ముఖం కడుక్కొని. భానుమతి. పెరట్లో ఎర్రగన్నేరు చెట్టు దగ్గర స్టూల్ వేసి 'కూర్చో, వస్తానిప్పుడే అని లోనికి వెళ్ళింది.

తలుపు పక్కగా నిలబడి తననే సంకోచంగా తిలకిస్తూన్న మైనాను దగ్గరికి పిలిచి కూర్చోబెట్టుకొన్నాడు రాజారాం. 'ఏమే. మైనా ? చదువుతున్నావా, ఏమైనా ?'

తలూచింది మైనా.

'ఏం చదువుతున్నావు ?'

'మెట్రిక్ కట్టిస్తానని పుస్తకాలు తెప్పించింది అక్క. అవి చదువుతున్నాను.'

'ఊం. బడికి రావేం. మరి ?' ఇంతసేపూ, తన స్టూల్ ప్రక్కగా నేలమీద కూర్చొన్న మైనా మెడమీద వాత్సల్యంగా చెయ్యివేసి కబుర్లాడుతున్నాడు రాజారాం.

బొట్టు పెట్టుకొని, టీ కప్పుతో యివతలికి వచ్చిన భానుమతి 'చాల్లే, బావయ్యా ! ఎంత బావవైనా ఆ పిల్లను కావలించుకొని ఆ ముచ్చట్లేమిటి ? అదేం మూణ్ణెల్ల కూచి అనుకొన్నావా ? పెళ్ళి అయితే ఓ పిల్లతల్లి అయ్యేది !' అంది, పరిహాసంగానే.

'ఊహూం ?' సాగదీస్తూ అన్నాడు. 'పెళ్ళి చేయకపోయావా మరి, చదివించే బదులు ?'

సిగ్గు ముంచుకు వచ్చేసి లోపలికి పరుగుదీసింది మైనా.

'నీలాంటి ఆదర్శపురుషుడు దొరకొద్దూ, ఆ అవిటిదాన్ని చేసుకుందుకు ?' టీ కప్పు అందించి దగ్గరే వరండా మెట్టు మీద కూర్చొంది భానుమతి. 'మైనా చాలా దురదృష్టవంతురాలు, బావా ! పుట్టిన మూడోనాడే తల్లిని పోగొట్టుకొన్న అది, మూడేళ్ళ వయసులోనే కాలూ చెయ్యీ పోగొట్టుకొంది.'

'దాన్ని బడికి తీసుకురావడం లేదేం, భానూ ?'

'నువ్వు చూడందేముంది ? అది పుట్టినప్పటినుండీ ఏవో జబ్బులూ, మా బ్రతుకులమీద రోజులు గడవడమూ ! అంతా ఏడాది అవుతూంది దాని ఆరోగ్యం కుదుటబడి. ఆ అనారోగ్యపు పిల్లను బడి చదువులేం సాగుతాయి ? అందుకని, బళ్ళో చేర్చలేదు. ఇంట్లోనే పుస్తకాలు తీసుకొని దాన్నోమెట్టు ఎక్కిద్దామనుకుంటే, నా ఉద్యోగంతో, నా చదువుతో బొత్తిగా తీరికలేకుండా పోయి, దాని చదువు నిర్లక్ష్యం చేయాల్సివచ్చింది. పోనీ, ఇప్పుడైనా ఓ ఏడాది కష్టపడి మెట్రిక్ కట్టిద్దామని పుస్తకాలు తెప్పించానుగాని, బొత్తిగా చదువుమీద ఆసక్తి లేదాపిల్లకు. నామాట [illegible] లక్ష్యంలేదు.

'ఈ విషయంలోనే నీకు కొంచెం శ్రమ ఇద్దామనుకొంటున్నాను. రోజూ సాయంత్రం వచ్చి దాన్ని కాస్త ముందేసుకు కూర్చో, బావా ! నువ్వు చెబితేనన్నా చదువుతుందేమో !

'చెప్పడానికేంగాని, జ్ఞాపకశక్తి అదీ బాగుందా దానికి ?'

'అంతంతే ! ఇప్పుడు చెప్పింది ఇప్పుడే మరిచిపోతుంది.'

'అయితే కష్టమే. అయినా కొద్ది రోజులు శ్రద్ధతీసుకొని చూద్దాం.

రాజారాం అక్కడ కూర్చొన్నంతసేపూ మైనాసంగతులే దొర్లాయి సంభాషణలో. తరువాత సెలవు తీసుకొని వెళ్ళిపోయాడు.

## 6

సాయంత్రం మూడు గంటలయినా ఎండమండిపోతూనే వున్నదింకా. ఆ ఎండలోనే డాక్టరుగారిని తీసుకురావడానికి వెళ్ళిన భానుమతి, ఆయన గ్రామాంతరం వెళ్ళాడని తెలుసుకొని వెనుదిరిగింది.

దారిలోనేవుంది రాజారాం ఉంటున్న ఇల్లు. ఇంతకుముందెప్పుడూ ఆ ఇంటికి వెళ్ళని భానుమతి కొద్దిక్షణాలు సంకోచంతో ఆగిపోయి ఎండతీవ్రతకు జడిసి లోపలికి వెళ్ళడానికే నిశ్చయించుకొంది. అదీగాక, రాజారాంతో మాట్లాడవలసిన పని వుందికూడా.

వీధి తలుపులు దగ్గరగా చేరవేసి వున్నాయి. నెమ్మదిగా నెట్టి లోపలికి అడుగుపెట్టింది భానుమతి. నిర్జనంగా వున్న ముందుగదిలో ఓ మూడుకుర్చీలూ, ఓ బల్లా, గోడలకు రెండు కాలెండర్లూ తప్ప మరేం లేవు. కర్టెన్ తొలగించి పక్కగదిలోకి తొంగిచూచింది. మంచం మీద నిద్రావస్థలో కనిపించాడు రాజారాం. అతడికి నిద్రాభంగం చేయడం యిష్టంలేక వంటగదిని వెదుకుతూ లోనికి వెళ్ళింది.

వంటగది గుమ్మానికి అడ్డంగా పడుకొన్న ఓ వ్యక్తి అడుగులసవ్వడికి కళ్ళు తెరిచాడు. అపరిచిత యువతిని హఠాత్తుగా చూడడంవల్ల కలిగిన ఉలికిపాటుతో 'ఎవరు?' అన్నాడు.

'కాస్త మంచినీళ్ళు యిస్తావా?'

'ఇస్తానుగాని, అవతల అయ్యగారు లేరా?'

'పడుకొన్నాడు. ఎవరినని తెల్లబోకు. మీ బాబుగారి మరదలిని.' అతడి అనుమాన దృక్కులు మరెంతోసేపు భరించలేక సన్నగా నవ్వి అంది. 'గొంతు ఆర్చుకుపోతుంది. ఇకనైనా ఇవ్వు మంచినీళ్ళు. లేకపోతే నువ్వుకాస్త జరుగు. నే వెళ్ళి తాగుతాను.'

'ఇస్తానమ్మా!' నవ్వుతూ లేచాడు అతడు.

అతడి వేషాన్నిబట్టే తెలిసిపోతున్నది. వంటవాడని. పెళ్లి పెటాకులు లేకపోయినా బావగారి అట్టహాసానికేం తక్కువలేదన్నమాట! ఇంత ఇల్లూ, ఇంత సామానూ, ఓ వంటవాడూ – ఓ ఇల్లాలే తక్కువ; వచ్చిన జీతం ఇంటికిపంపే అగత్యంలేని అదృష్టవంతుడుకదూ? ఈ ఉద్యోగమైనా కాలక్షేపానికి వెలగబెడుతున్నాడుగాని ఇంటిదగ్గర అతడికేం తక్కువుంది?

మంచినీళ్ళు త్రాగివచ్చి డ్రాయింగ్ రూమ్‌లో కూర్చొంది భానుమతి, బల్ల మీద పడివున్న పేపరొకటి చేతికి తీసుకొని ముఖానికి విసురుకొంటూ.

వంటవాడు వచ్చి గోడకు చతికిలబడ్డాడు. నెమ్మదిగా భానుమతిని కబుర్లలోకి దించాడు. ఈమె తన బాబుగారి మేనత్త కూతురేనని తెలుసుకొని ఆశ్చర్యాన్ని వెలిబుచ్చాడు. ఇంతదగ్గరి మేనరికం ఉండి బాబుగారు అవివాహితులుగా ఎందుకు ఉండిపోయారో– అతడి కుతూహలం ఆగలేదు. గుచ్చి గుచ్చి సంగతులు వెలికి తీయబోయాడు.

'బాబుగారికి మరో మేనత్తకూతురు వుంది. ఆమెను యిద్దామనుకొంటున్నారు' తనలో నవ్వుకొంది భానుమతి.

ప్రక్కగదిలో దగ్గిన చప్పుడైంది. తన గొంతువిని రాజారాం యివతలికివస్తాడని ఆశించిన భానుమతి అతడెంతకూ ఇవతలికి రాకపోయేసరికి లేచి కర్టెన్ తొలగించుకొని లోపలికి వెళ్లింది.

'అలా చూస్తావేం? భానుమతినే!'

మంచంపక్కగా స్టూల్ మీద బోర్లించిన పుస్తకం చేతికి తీసుకొని స్టూల్ మీద కూర్చొంది.

'దారి తప్పావా?' ఎంతో సేపటికిగాని పెదవి విప్పలేదు అతడు.

'ఉహూం. నేను దారి తప్పడం



ఎప్పుడూ జరుగదు, నా మతి స్థిరంగా ఉన్నంతవరకూ.'

'నమ్ముతాను' లేచాడు. 'కూర్చో, భానూ! వస్తాను.'

'తొందరగా వెళ్ళిపోవాలి. డాక్టరు గారికోపం వచ్చాను. ఆయనేమో లేడు. చిన్నాన్న ఈ రోజు మరీ ఆయాసంగా కనిపిస్తున్నాడు.'

'తొందరైతే వెళ్ళు' టవల్ భుజాన వేసుకొని వెళ్ళిపోయాడు. కొద్ది నిముషాల తరువాత ముఖం కడుక్కొని వచ్చాడు. అద్దంముందు నిల్చుని క్రాపు దువ్వుకొంటూ చాలా నిర్వికారంగా అన్నాడు: 'వెళ్ళలేదేం?'

'ఒకమాట అడగాలి.'

'నేనూ అడగాలనుకొంటున్నాను.' కుర్చీ స్టూల్ చెంతకు లాక్కొని కూర్చున్నాడు. 'నాకు కాబోయే పెళ్ళాం ఎవరన్నావు, ఇందాకా? నా మరో మేనత్త ఎవరామె?'

'చెబుతానుగాని, ముందు యిది చెప్పు! ఇక్కడ నా ఫోటో ఎందుకు? నా ఫోటోలు ఇంకా ఏమేమి వున్నాయో తీసివ్వు! పట్టుకుపోతాను' బల్లమీదున్న తన ఫోటో తీసింది.

'పట్టుకుపో.'

డైరీలోంచి ఓ ఫోటో, పెట్టెలోంచి మరో రెండు ఫోటోలు తీసియిచ్చాడు. అందులో ఒకటి అతడితో కలిసి తీయిచుకొన్న ఫోటోకూడా వుంది. 'ఇంకో ఫోటోకూడా వుంది. అదిమాత్రం ఇవ్వలేను. క్షమించాలి.'

'ఇంకేం లేవు. ఇవే.'

'ఉంది; ఇక్కడ!' గుండె చూపాడు.

'అయితే యివి అనవసరం' ఫోటోలు తిరిగి బల్లమీద విసిరేసి అంది: 'నాకు కావలసింది అదే.'

'చెప్పానుకదా, ఇవ్వలేనని?' పెంకెగా అన్నాడు.

'ఇవ్వక తప్పదు' మొండిగా అంది.

'సరేగాని, నా మరో మేనత్తసంగతి చెప్పవూ?' ముందుకువంగి అడిగాడు, కనుబొమలు గమ్మత్తుగా ఆడిస్తూ.

'మా అమ్మేకాక మైనా తల్లికూడా నీకు మేనత్తే అవుతుంది.'

'మైగాడ్!' కుర్చీ వెనక్కి వాలిపోయాడు. 'అయితే మైనానా నాకు నిర్ణయమైన వధువు?' అదేదో పరిహాసంగా తీసుకొని మాట్లాడాడు. 'ఎప్పుడు, ఎవరు నిశ్చయించారు, భానూ?' అన్నాడు నవ్వుతూ.

'దేవతలు స్వర్గంలోనే నిశ్చయించి పంపారేమో, మీా ఇద్దరినీ జంటగా జీవించమని!' కలకల నవ్వేసింది.

ఈ సరసం రాజారాంకు రుచించలేదు. తప్పు! ఇలాంటిపరిహాసం తగదు!'

'పరిహాసం కాదు.'

గంభీరంగా, బరువుగా మారిపోయిన వాతావరణం వంటవాడి రాకతో కొద్దిగా చెదిరింది. వేడివేడి పకోడీల ప్లేట్లు రెండు ఇద్దరి మధ్యా ఉంచి వెళ్ళిపోయాడు, మంచినీళ్ళు పట్టుకు రావడానికి.

'తీసుకో. భానూ!' ప్లేటు ముందుకు జరిపాడు.

పకోడీ ఫలహారం, టీసేవ అయ్యాయి.

'ఇక చెప్పు!' వక్క ప్లేటు ముందుకు త్రోసి అన్నాడు కొంచెం పరిహాసం, కొంచెం గాంభీర్యం మేళవించి.

'చిన్నాన్న ఆరోగ్యం రోజురోజుకూ క్షీణించిపోతూంది. ఆయన్ని తీసికెళ్ళి ఏదైనా మంచి శానిటోరియంలో చికిత్స చేయించాలని అనుకుంటున్నాను. ఇక్కడే మైనా సమస్య వట్టుకొంది. దాన్ని తోకలా తగిలించుకొని ఎక్కడెక్కడో తిరగడం చాలా ఇబ్బంది అయిన సంగతి. ఏనాటికైనా మైనా నాకు సమస్యే. అవిటిదైనా, మరేమైనా దానికి వయసు వచ్చింది. దాని చదువుకంటే ముఖ్యం పెళ్ళి. ఆ సంగతి విస్మరించడం తెలివి తక్కువౌతుంది. అయితే, అన్ని విధాలా యోగ్యమైన సంబంధం చూచి ఆ అవిటి దానికి చెయ్యడం నా బోటి దానికి సాధ్యమైన సంగతి కాదు.'

ఇంతవరకూ ఓపికగా విని, ఇక ఆగలేకపోయాడు. 'మైనాకు ఈడొచ్చిన మాట కాదననుగాని, నీ కంటె మించి పోతూన్న వయసా?'

చురకలా తగిలింది.

'మామయ్యకు చికిత్స పూర్తయ్యే వరకు అమ్మ దగ్గరికి పంపించు మైనాను. పెద్దగా సమస్యేముంది?'

'అహా. ఊరికే పంపించను. పంపితే కోడలిగానే' స్థిరంగా అంది. 'సృష్టిలో దైవన్యాయం అందరికీ సమంగా లేదు. అందుకు తోడి మానవుడు దైవత్వంతో సరిదిద్దుకోవాలి. దేవుడి వక్రదృష్టికి



[illegible] మీదాని దయార్ద్ర దృష్టి ఉరచమని అర్థించే అధికారం మీమీద తప్ప నాకు మరెవరిమీద ఉంటుంది ?'

'తిక్కగా వాగకు!' చిరాకు పడ్డాడు. 'నిన్ను ప్రేమించిన వాడిని నువ్వు సాకిన పిల్లకు వరుడిగా నిశ్చయించడమా ? అక్కడా, ఏం తెలివి ? ఎంత మంచి ఆలోచన ? ఈడూ జోడూ కూడా చూడ ముచ్చటగా ఉంటుంది.' వెటకారంగా నవ్వాడు. 'అదెలా జరుగుతుందను కొన్నావు, భానూ ! నీ మైనా అవిటిదని కాదు, అతిలోక సుందరి అయినా నేను పెళ్ళాడతా ననుకొన్నావా ? నీ కోరికే ఎంత అవమానంగా ఉంది ? నా ప్రతిజ్ఞ నీకు తెలిసే ఉందికదా ?'

'తెలుసు. నా ప్రతిన కూడా నీకు తెలుసు.'

'సరే ఉపాయం చెప్పనా ?'

'ఊఁ. మైనాకు వివాహం జరిపించు. నా కిష్టంలేదు. మామయ్య ఆరోగ్యం బాగు పడిందంటే ఏదైనా మంచి ఆశ్ర మానికి పంపించు. అప్పుడు నీ పంతం అర్థరహితమై పోతుంది.'

'అప్పుడు చల్ మోహనరంగా అన కుంటాక్' నవ్వింది. 'అది ఏ నాటికీ జరుగదు కాదు.'

'ఎందుకు కాదు ?'

'కాదు.'

'మైనా ఒకింటిదై వెళ్ళిపోయినా, మామయ్య ఆయుష్యం తీరి వెళ్ళిపోయినా ఇలాగే ఉండిపోతావా ? అప్పుడైనా ఈ మరుగు పడిన ప్రేమ వెలికిరాదా ? అప్పుడైనా ఈ భక్తుడిమీద దృష్టి మర లదా ?' కుతూహలంగా చూచాడు భాను మతి ముఖంలోకి.

'ప్రేమ ! ఎలా ఉంటుంది అంది ?' చిరునవ్వు పెదవులపై లాస్యం చేసింది.

ముసిముసిగా నవ్వాడు రాజారాం. 'చెప్పనా ?'

'ఊఁ.'

'కొంచెం ఓపికపట్టు. అది ఎలా ఉంటుందో చెబుతాను.' లేచి దుస్తులు వేసుకోసాగాడు.

'ఎక్కడికైనా వెళ్లాలా ?'

'ఎక్కడికీ లేదు. నీతో రావడానికే. మామయ్యను చూచి, మైనాకు పాఠం చెప్పి వస్తాను.'

'ఇక మైనాకు పాఠాలు చెప్పడం అనవసరం. దాన్ని పరీక్షకు పంపడం లేదు.'

'ఏం ?'

'దానికి నీ పాఠాలు ఒంటబట్టినట్టు కనిపించడంలేదు. కాని...'

'కాని ?'

'సమయం వచ్చినప్పుడు చెబుతాను. ఇప్పుడు కాదు.'

'పెళ్ళి చేసి పంపేదానికి చదువు ఎందుకనా ?'

'పెళ్ళి ఎలా చేస్తాను ? నువ్వు అంగీక రిస్తేనే కదా ?' చిలిపిగా నవ్వుతూ లేచింది భానుమతి.

జోళ్ళు వేసుకొని భానుమతిని అనుస రిస్తూ అన్నాడు రాజారాం : 'ఈ వెర్రి ఊహ నీ కెలా కలిగింది, భానూ ! నా మనసు ఎవరికి అంకితమైందో నీకు తెలుసు. తెలిసీ ఈ అన్యాయానికి ఎలా పాలుపడగలుగుతున్నావ్ ! మనసు లేని వాడితో మైనా వివాహం జరిపించాలని ఎలా అనుకొన్నావు !'

'వీటికి జవాబులు లేవని నువ్వు భ్రమ పడకు, బావా ! సమయంరానీ చెబుతాను.'

# 7

బిల్లు చూచి డబ్బు చెల్లించి మందులు తీసుకొని షాపు నుండి బయటికి వచ్చింది భానుమతి. ఎదురుగా బట్టల షాపునుండి రాజారాంతోవస్తూ కనిపించింది గీత ప్రియ.

గీతప్రియ సమీపించి, 'రేపు నా బర్త్ డే. మంచి చీర ఒకటి సెలెక్ట్ చేసి పెట్టమని రాజారాం సారును నాతో పట్టుకు వచ్చాను' అంది నవ్వుతూ.

'చూడు భానూ. ఈవిడ ఒంటి రంగుకు చాలా బాగుండే రంగుకాదూ ?' గీత ప్రియ చేతుల నుండి చీర అందుకొని మడతవిప్పి చూపాడు రాజారాం.

'బాగుంది ... మరి నే వస్తాను. డాక్టరుకు ఈ మందులు చూపించి రావాలి.' కదిలింది భానుమతి. 'మీవంటి బావగారు ఈవిడగారి వెంట వస్తా రెందుకో !' అసహనంగా అనుకొంది. క్లాసు పాఠాలు కూడా ఎగ్గొట్టి స్టాఫ్ రూంలో కబుర్లలో పడిపోయేదాకా వచ్చింది వీళ్ళ స్నేహం. ఉదయం గీత ప్రియ అన్న మాటలు ఎంత ఆశ్చర్యంగా ఉన్నాయి !

'మీ ఇద్దరికి పెళ్ళి అవుతుందను కొన్నాం మేమంతా మీ పెద్దవాళ్ళు అనుకొన్నా మీ బావ విముఖుడయ్యా డట కదా మీ పెళ్ళి విషయంలో ?'

'పేలవంగా నవ్వి అడిగింది తను.' 'ఎందుకట ?'

'అబ్బో ! నీకు తెలియదా?'

'నీతో ఏం చెప్పాడూ అని అడుగు తున్నాను.'

'తనకు నువ్వు నచ్చలేదట. తనకు నచ్చిన అందం నీలోలేదట. అందులోనూ బ్రతకలేక బడిపంతులమ్మ వయ్యావట. వాళ్ళేమో చాలా ధనవంతులుకదా ? అనివిధాలా ఆవిడనాకు తగిందికాద న్నాడు'

'అవునేమో !' అక్కడనిలవలేక కది లింది. 'బావ ఎందుకలాచెప్పివుంటాడా'? అని. అది విన్నప్పటినుండి మదనపడి పోతూంది. అత్తలేని కోడలు గుణవంతు రాలన్నట్టు అరది కనిపించ ంతవరకే మగాడి నిగ్రహం. మగాడి బుద్ధి ఏనాటికీ నమ్మకూడదు. గీతప్రియ ఆకర్షణలో పడ్డాడేమో బావ ? అవిడ మెప్పుకోసం తనను చులకనచేసి మాట్లాడాడేమో ?

రోజురోజుకూ గీతప్రియా రాజా రాంల ప్రవర్తన బడిలోనూ, బయట కూడా వింతగా, విడ్డూరంగాతయారైంది. వాళ్ళగురించి ఏవేవో గుసగుసలు బయ లేరుతున్నాయి, వాళ్ళిద్దరూ ప్రేమించు కొన్నారనీ, పెళ్ళి చేసుకొంటారనీ...

భానుమతిని చాలావరకు తప్పుకు తిరుగుతున్నాడు రాజారాం. ఎంతగా తనకు పట్టనట్టు తిరుగుదా మనుకొన్నా భానుమతి హృదయం అశాంతితో వేగి పోతున్నది.

రాజారాం గురించిన ఆలోచనలూ, ఎన్ని మందులు వాడినా గుణం కనిపించక

అనారోగ్యం ముదిరిపోతున్న చిన్నాన్న పరిస్థితి భానుమతిని తీవ్రంగా కలచివేస్తున్నాయి.

వారంరోజులు గడవకుండానే వాసదేవరావు కాలం చేశాడు. ఆయన బాష కంచెకూడా ఆయన పడక క్రిందా, తల గడక్రిందా వాడకుండా దాచివేసుకొన్న మందులూ, చనిపోవడానికి ముందుగ వ్రాసి తలగడక్రింద పెట్టిన చీటీ ఎక్కువగా కృంగదీశాయి భానుమతి.

"నీ కృతజ్ఞత, నీ సేవ నేను భరించలేకుండా ఉన్నానమ్మా, భానూ. నిన్ను సాకి పెద్దజేసిన నాడు ఏ విధమైన ప్రతిఫలమూ ఆశించలేదు. నేను ఆశించని విధంగా నీ జీవిత సౌఖ్యాన్నే బలి తీసుకోవలసివచ్చిన నా అసహాయత నాకు అసహ్యం గొల్పుతూంది. ఈ జీవితం తొందరగా అంతం చేయమని భగవంతుడిని వేడుకోని క్షణంలేదు.

"మృత్యుముఖంలో ఉండి నిన్నొక కోరుతున్నాను, భానూ. సమయం మించకుండానే నీజీవితానికితోడును నిలుపుకో. నీ బావ నీ కోసమే ఉన్నాడని మరచిపోకు. మీరిద్దరూ ఒకటి కావాలనే నా కోరిక."

"చిన్నాన్న నా కృతజ్ఞత భరించలేకపోయాడు. ఆ దారిద్ర్యంతో బీదింటి ముఖ్టెత్తుకొన్నా మరి కొన్నాళ్ళు సంతృప్తిగా బ్రతికేవాడేమో?" తపన అనుకొంది భానుమతి.

దినాలకు వచ్చిన రుక్మిణి వెళ్ళిపోయే రోజు అంది: ఇక ఆలస్యం కూడదు, భానూ. కోడలికోసం తపించిపోతున్నాను. నా కోరిక తీర్చమ్మా. మైనా బెంగ ఏమీ కొద్దు. గంతకు తగినబొంత దానికెక్కడో దొరక్కపోదు. దాని పెళ్ళిభారం నా మీద వేసుకొంటాగాని."

"కోడలికొరత తొందరగానే తీరస్తాదులే, అత్తా, మీ అబ్బాయి! మరింక బెంగపెట్టుకోకు." చావు నవ్వు నవ్వింది భానుమతి. "మాస్కూల్లోనే పనిచేస్తుంది గీతప్రియ అని. ఆవిడ నీ కోడలు అవుతుంది."

"అదెలా? ఎవతో నా కోడలు ఎలా అవుతుంది?"

గీతప్రియా రాజారాం స్నేహం గురించి చెప్పింది భానుమతి.

ఆవిడ నమ్మలేక పోయింది. బయటి నుండి వచ్చిన కొడుకును నిలబెట్టి అడిగింది.

"అవునమ్మా నేనంటే మమతలేని మనిషికోసం ఎన్నాళ్ళు పడిగాపులు పడి వుంటాను? ఇన్నాళ్ళూ ఓపిక పట్టి చూచాను. దగ్గరయ్యాకైనా మనసుమారుతుందనుకొన్నాను. తనకు పెళ్ళిఊహలు లేవటగాని. మైనాను నేను చేసుకోవాలట! చూడు ఎంత చక్కగాఉందో ఈవిడ ఆలోచన! ఇకలాభం లేదని నాకునచ్చిన మనిషిని చూసు కొన్నాను. గీత చక్కనిదీ, గుణవంతురాలూ అంతస్తుకూడా గొప్పదే. మంచి ముహూర్తంపెట్టించమని మీతో చెబుదామనే అనుకొంటున్నాను."

"నిజమేనా, భానూ? మైనాను చేసుకొమ్మన్నావా వాడిని?" నివ్వెరపోయిందామె. ముప్పయ్యేళ్ళు రావచ్చాయి. వాడికి ఈ వెలెడుపిల్లా? ఈ ఊహానీకెలా కలిగిందే?"


తలవంచుకొని అక్కడినుండి వెళ్ళిపోయింది భానుమతి.

భానుమతి ఆలోచనగానీ, కొడుకు ఎవతో పరాయివాన్ని కోడల్ని చేయడం గాని నచ్చక అసంతృప్తితోనే బయల్దేరి ఊరికి వెళ్ళిపోయింది రుక్మిణి.

తొందరలోనే తమ పెళ్లి శుభలేఖలు అందుతాయని గీతప్రియ స్నేహితులతో చెప్పుకొని మురిసిపోతున్న సమయంలోనే రాజారాం ఉద్యోగానికి రాజీనామా చేశాడన్న వార్త భానుమతి చెవినిబడింది. అంత హఠాత్తుగా ఉద్యోగం వదిలివేయడానికి కారణమేమిటో తెలియక, ఆ సాయంత్రం అతని ఇంటికి వెళ్లింది భానుమతి, గుమ్మంలో అడుగు పెట్టకముందే ఇంట్లోనుండి దూసుకు వచ్చింది. గీతప్రియ. భానుమతిని చూడకుండానే విసురుగా రోడ్డుమీదికి వెళ్లిపోయింది.

విస్తుపోతూ లోపలికి అడుగుపెట్టింది భానుమతి.

ఈజీ చెయర్‌లో వాలి పేపరు చూస్తున్నాడు రాజారాం.



"ఇదేమిటి, బావా! రాజీనామా చేయాల్సిన అవసరం ఏమొచ్చింది."

"ఏదో సరదాగా చేయాల్సిందేగాని ఉద్యోగంచేసే అవసరం నాకేముంది. వచ్చి వ్యాపారం చూచుకొమ్మని నాన్న పోరు ఓ వైపు వుంది. మనసు బాగులేక యిప్పుడుకాదు — కొన్నాళ్ళు ఆగమని చెబుతూ వచ్చాను. ఇక ఎన్నాళ్ళున్నా తప్పేదికాదని రాజీనామా చేశాను."

"గీతప్రియ సందర్శనంతో నీ తప్త హృదయం శాంతిపడిందేమో!"

"కాదా మరి! జీవితాంతం రగలవలసిన చిచ్చు ఆవిడ సాహచర్యంతో చల్లబడింది నిజంగా, భానూ, నేనింతవరకూ భ్రమలోనే వున్నాను. ప్రపంచంలో నువ్వొక్కదానివే నాక్కావలసిన అడదానివికాదు. మనసు మార్చుకుంటే ఎందరైనా కనిపిస్తారు. నా కళ్ళు తెరిపించావు. నీకెంతైనా కృతజ్ఞుడిని."

"ఊఁ" భానుమతి చూపులు ధాత్రిని కౌగలించుకొన్నాయి.

"అలా అలా పొలాలగట్లమ్మట షికార్లు కొడుతూ పల్లెటూరిగాల్లు సేవించి పద్దువు రమ్మని గీతమ నాతో అహ్వానించాను. ముందుగా పల్లెకువెళ్ళి తరువాత నాన్న వాళ్ళ దగ్గరకు వెడతాం." ఉత్సాహంగా చెప్పాడు.

"మీ పెళ్లికి వస్తానో లేదో, నా శుభాకాంక్షలు ఇప్పుడే అందుకో, బావా!" ఎందుకో పెదవులు కంపించాయి. "ఈ నాటికైనా నువ్వు సుఖపడుతున్నందుకు నాకు సంతోషంగా ఉంది," గొంతు

గొన్తురుద్ధమైపోతుంటే మరి అక్కడ నిలవడం భావ్యంకాదనుకొంది. 'వస్తాను, బావా! జ్ఞాపకం పెట్టుకొమ్మని చెప్పడం ఈ సమయంలో మర్యాద కాదనుకొంటాను.'

లేచి వెళ్ళబోయిన ఆమెను చటుక్కున లేచి భుజాలు పట్టుకొని ఆపాడు రాజారాం. అశ్రుత ప్తమైన నేత్రాలను అతడికంటు బడకుండా తప్పించుకోడానికి వ్యర్థప్రయత్నం చేసింది ఆమె.

"భానూ, ఏడుస్తున్నావా? ఎందుకూ?" ఆర్ద్రంగా అడిగాడు.

"ఉహుఁ. ఏం ఏడవడంలేదు."

"నువ్వు చాలా దుర్మార్గురాలివి, భానూ!" చెవి గట్టిగా మెలేశాడు. "నేనే గెలిచాను, భానూ! ఈ రాయిలో చెమ్మచూడాలని ఓన్ననాటక మాడాను. నాటకం విజయవంతమైంది. ఎలా ఉంటుందన్నావుకదూ ప్రేమ? నీ కంటిలోని ఆర్ద్రిత నడుగు చెబుతుంది.

"భానూ, ఇక తప్పించుకోవాలని అనుకోకు. ఒప్పుకో. నువ్వు నన్ను ప్రేమిస్తున్నావని ఒప్పుకో." ఉద్వేగంతో అన్నాడు, నున్నితంగా బానుమతి బుగ్గలు చేతిలోకి తీసుకొంటూ.

ముఖం తిప్పుకొన్నది బానుమతి.

"నా మనసు నీది అనుకొన్నంతవరకూ నీకేదో ధైర్యంగా ఉంది. నామీది అధికారం నీకు ఉన్నట్టుగానే భావించావు. బాహ్యంగా చెప్పుకోడానికి ఏం లేకపోయినా నేను నీ వాడిననే అనుకొన్నావు. మైనాను నన్ను చేసుకొమ్మని చెప్పినా, నా హృదయంలో నీకు స్థానం ఉన్నంతవరకూ నువ్వు పోగొట్టుకొన్నదేమీ వుండదు. నీది గుప్తమైన ఆరాధన, భానూ. ముందునుంచీ నాకు తెలుసు. నా మనసు మరొకరివైపు తిరిగిందనుకొన్నప్పటినుండి అన్నీ కోల్పోయిన దానిలా దిగులుపడ్డావు. కాదూ? పాపం. గీతను నా నాటకానికి ఉపయోగించుకోవలసి వచ్చింది, పిచ్చిది దెబ్బతిని వెళ్లిపోయింది క్షమించమని కోరాను.

"అద్భుతమైన ఆత్మ సౌందర్యమూ, నన్ను మెప్పించి మురిపించే దేహసౌందర్యమూ మేళవించిన అపూర్వ యువతివి. నిన్నుకాదని నా మనసు మరొకరని వలుస్తుందా?"

"మరింకెన్నాళ్ళు ఈ ఎడబాటు? ఇప్పుడైనా ఒప్పుకో, భానూ!"


ఆంధ్ర రైతాంగానికి ఇవే మా దీపావళి శుభాకాంక్షలు

# నవభారత్ అగ్రికల్చరల్ & కమర్షియల్ కార్పొరేషన్

గ్రామ్స్: 'AGRICULT' పోస్టుబాక్స్ నెం. 365 ఫోన్: 4199

ప్రకాశం రోడ్డు : : విజయవాడ - 2.

D. T 14 B & Byelarus

రష్యన్ ట్రాక్టర్సు సేల్సు అండ్ సర్వీసు ఆంధ్రప్రదేశ్‌కు ఏకైక డిస్ట్రిబ్యూటర్లు

గవర్నమెంటు వారిచే ట్రైలరుకు ఒక్క డిజైన్ అప్రూవు చేయబడి కావలసిన సైజులలో ట్రైలర్లు, వాటరు టాంకులు మొదలగు వ్యవసాయ పరికరములు సకాలములో తయారుచేసి యివ్వగలము.

గ్రామ్స్: AGRICULT బ్రాంచి: సుబేదారుపేట, నెల్లూరు ఫోన్ నెం. 220

సబ్ డీలర్లు : (1) M/S నవోదయా భారత్ కిసాన్ ఇండస్ట్రియల్ సర్వీసు, కాకినాడ
(2) M/S భారత్ ఆటోమొబైల్సు, భీమవరం
(3) M/S శ్రీ దుర్గా ట్రాక్టరువర్క్సు, కడప

రాజారాం గుండెలమీద తలవుం వెక్కి వెక్కి ఏడవసాగింది భానుమతి.

"భానుమతీ, ఇకను వ్వేం అడ్డుచెప్పి నేను వినను."

"అంత అదృష్టం నా జన్మకు తెచ కోలేదు." మెల్లగా అతడినుండి విడిపిం కొని నీరసంగా కుర్చీలో వాలిపోయిం "మాతృఒడి కరువై చిన్నమ్మ చేతుల్ వద్దవాటిమండే నేనా కుటుంబానకి ఋ పడుతూ పెరిగాను. నా సర్వస్వం దో పెడితేగాని ఆ ఋణసమాప్తి జరిగే లేదు.

"చిన్నమ్మ బ్రతికి ఉంటే మైన ఇంకెంత ముద్దుగా, అపురూపంగా పె గేదో? ఇప్పుడు దాన్ని సుఖపెట్టడ వా వరమావధి. నిన్ను పిచ్చిగా, అమ యతంగా ప్రేమిస్తూంది మైనా. దా నోట్సులనిండా ప్రేమ లేఖలే. ఎవరిక చెప్పకోలేక కాగితాలమీద వ్రాసుకొ హృదయభారం తీర్చుకొంటూంది. మ గత ప్రేమలు తెలిసివుండీ వెర్రిగా ప్రే స్తూంది నిన్ను. ఆ రాతలు చూచిన్నా నేనింకా ఎంత త్యాగం చేయవలసివుందో నిర్ణయించుకొని గుండెరాయి చేసి కొన్నాను."

తల పట్టుకొని కూలబడిపోయాడు రాజారాం. "ఇది ఎలా సంభవమైంది?"

"మరీ అసంభవమేమీ కాదు. సహజంగానే జరిగింది. మైనాను అన్యాయం చెయ్యకు, బావా! నామీద నీకేమైనా ప్రేమ ఉన్నదీ అంటే నా ప్రార్థన కాదనకు!"

"ఎవరికీ తెలియకుండా ఎక్కడికైనా పారిపోతాను!" వెర్రిగా జుట్టు పీక్కున్నాడు. "నన్ను యిబ్బంది పెట్టకు, భానూ! నావల్ల కానిపని."

"అవుతుంది. మనిద్దరం భంగపడినా పిచ్చి మైనాను సుఖపడనివ్వు!"

"నా మెడలు వంచుతున్నావు, భానుమతీ!"

"కాదనకు!"

"కాదని సుఖపడేదేమి? జీవనని చెడిపోయేదేమి? నీ కోరిక తీరనీ, భానూ! నీ పంతమే నెగ్గనీ!" విరక్తిగా నవ్వాడు.

ఇంత తొందరగా అతడంగీకరించేగలడని ఆశించని భానుమతి ఆనంద విషాదాలు ఒక్కసారి చుట్టుముట్టగా ఉక్కిరిబిక్కిరి అయిపోయింది. "మైనా నాకోసం ఇంటిదగ్గర ఎదురుచూస్తూంటుంది. మరి, వెడతాను. బావ నిన్ను పెళ్ళిచేసుకుంటాడని చెబితే ఆనందంతో ఎంతగా పొంగిపోతుందో?"

"మన రెండు జీవితాల ఒడ్డులను కోస్తూ మైనా జీవన ప్రవాహం ఆనందంగా సాగిపోతుంది."

"విషాద విరహాలకు ఈ క్షణమే మన హృదయంలో సమాధి కట్టెయ్యాలి, బావా! కాకపోతే మైనా దగా పడిపోతుంది. అలా ఏనాటికీ జరుగనివ్వనని నాకు మాటివ్వు!"

"గుప్తప్రేమగురించి నీ దగ్గర పాఠాలు నేర్చుకొంటానులే, భానుమతీ! కిక్కురుమనకుండా అంతా నాలోనే అణచివేసుకొంటాను." కసిగా పెదవులు కొరుక్కున్నాడు రాజారాం.

"ఋణసమాప్తి జరిగిందికాని, నాకున్నదంతా పోయింది." దిగాలుగా లేచిన భానుమతి, సజలనేత్రాలతో వీడ్కొంటూ అంది. "నా శూన్య జీవితాన్ని నింపుకోవలసింది పంతులమ్మగా నా విధి నిర్వహణతోనే. నాకున్న ఒక్క ఆధారం అదే. నా ఉన్నతీ, ఆనందం. అన్నీ అక్కడే సృష్టించుకోవాలి. ప్రేమలోగాని, మరెందులోగాని దెబ్బతిని ఆవేదన చెందే మనస్సులే మహోత్తమ కార్యాలవైపు ముందడుగు వేస్తాయనుకొంటాను!"

●●●

